


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 118 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 4 సెప్టెంబర్ 2025 | వెల : 4/-


### ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం

# కాళేశ్వరం స్కాం

- కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది
- అసెంబ్లీలో సీబీఐ విచారణకు లేఖ రాసి.. హైకోర్టులో బలమైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు సహకరిస్తున్నారు
- బీజేపీ లీగల్ టీం పవర్ ఫుల్‌విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్

కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించింది కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా సీబీఐ విచారణ కోసం లేఖ రాసి ఉంటే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు. కాళేశ్వరం స్కాం విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు పాటిస్తోంది అసెంబ్లీలో సీబీఐ విచారణకు లేఖ రాసి.. హైకోర్టులో బలమైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్ కు సహకరిస్తున్నారు బీఆర్ఎస్ స్కాంలను నిరూపించడంలో కాంగ్రెస్ లీగల్ టీం పూర్తిగా విఫలమైంది. బీజేపీ లీగల్ టీం పవర్ ఫుల్‌విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై సీబీఐ విచారణ ఎందుకు అడగడం లేదు ఫార్ములా ఈ రేస్ స్కాం, ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం పై సీబీఐ విచారణకు సిద్ధమా,నక్సలిజం ఓ ఫిలాసఫీ సిద్ధాంతం, - మిగతా 3లో



## కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం

- “పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు
- వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు
- కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు.
- అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది.
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

# పంపకాల్లో తేడాలొచ్చే కొట్లాటలు

### సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం

## బీఆర్ఎస్ అనే పాములో కాలకూట విషం ఉంది

- ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామమే లేదు..
- గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు
- ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవి
- ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు
- “పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా
- ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు
- రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది



హైదరాబాద్/భద్రాద్రి కొత్తగూడెం

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. “పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా - మిగతా 3లో

## భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం

- కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు
- గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం
- భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యాతో చర్చలు



## కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్

- ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర
- “ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని అంటున్నారు
- కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్‌సాగర్ వంటివి రోజుకు రెండు నింపొచ్చు
- దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు.
- 2023 ఎన్నికల్లో మనం ఓవర్ కాన్ఫిడెంట్‌గా పోయాం
- ఎక్కడా కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి చెప్పలేదు.
- బీజేపీ,కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా కాంగ్రెస్ సర్కార్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులకు కేసీఆర్ చేసిన మేలు ప్రభాకర్ రావు వివరంగా చెప్పారు. కానీ ఆశ్చర్యం ఏందంటే సింగరేణి బెల్ట్‌లో ఉన్న 13 నియోజకవర్గాల్లో ఓడిపోయాం. ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరు మంచిర్యాల, గోదావరి పరివాహక ప్రాంతంలోని రామగుండం, - మిగతా 3లో



## పాక్, అఫ్గాన్ మైనార్టీలకు కేంద్రం ఊరట..

- పౌరసత్వ నిబంధనలు సడలింపు
- ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తాం
- తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం

# నేను పార్టీలో చేరను

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో 2018లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ నిధులు ఇచ్చారు
- కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కుట్ర చేశారు
- దుబ్బాక, హుజురాబాద్ ఓటములకు కూడా హరీషే కారణం
- ప్రస్తుతానికి మాత్రం బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా
- మా అమ్మను కలవలేక పోతున్నందుకు బాధగా ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు
- తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా



హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి సస్పెండైన ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో 2018లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ నిధులు ఇచ్చారని, కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కుట్ర చేశారని ఆరోపించారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటములకు కూడా హరీషే కారణమని పార్టీ నుంచి తన సస్పెన్షన్‌కు ఆయనే కారణమని కవిత అన్నారు. తాను ఏ పార్టీలో చేరబోనని.. తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత మాజీమంత్రి హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ అయ్యాక ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆమె.. కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చిన అవినీతి సొమ్ముతో 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని ఆరోపించారు. ఏదైనా అటు ఇటూ అయితే తన వద్ద ఎమ్మెల్యేలు ఉండాలనే - మిగతా 3లో

## ‘పంజాబ్ డబ్బు పంజాబ్ ప్రజలకే’

- రూ.3.25 కోట్ల నిధులు ప్రకటించిన రాఘవ్ చద్దా
- ‘ఇది పంజాబ్ డబ్బు. పంజాబ్ ప్రజల కోసం
- పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం, పునరావాసం కోసం ఈ నిధులు వినియోగిస్తాం





## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం

- పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడి
- సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయి
- కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయి



## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం

- భాజపా తీర్థం పుచ్చుకుంటారని విమర్శలు
- సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గీయుల మధ్య కాక చల్లారడం లేదు
- పార్టీని వీడి భాజపా తీర్థం పుచ్చుకుంటారని ఇరువురి మద్దతుదారులు పరస్పరం విమర్శలు
- రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను పదవి నుంచి తప్పించారనే ఆరోపణలు

## టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ గణేష్ మండపంలో లక్ష్మి గణపతి హెూమం



**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ శ్రీ సిద్ధి వినాయక పర్యావరణ హిత మండపంలో బుధవారం జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా కనుల పండువగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ..ఉద్యోగ ఉపాధ్యాయుల,పెన్షనర్స్ సమస్యలు అన్ని అతి తొందరలోనే నెరవేరాలని,టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సమస్యలు కోర్టు కేసులు అన్ని పరిష్కారం తొందరలో కావాలని గణపతి స్వామి వారిని కోరారు.ప్రతి ఒక్క హౌసింగ్ సొసైటీ సభ్యులు అతి త్వరలో ఇల్లు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్ని రంగాలలో భారత దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ హెూమంలో కమిటీ నాయకులు పొన్న మల్లయ్య,వెన్నం లక్ష్మీ నారాయణ,పొలంపల్లి వెంకటేశ్వర్,కొండ్ర బాలయ్య,సత్యనారాయణ,బెక్కం ఊషన్న,నక్క రాజన్నలు సకుటుంబ సమేతంగా పాల్గొని సాయి మృదుల్ ఆచార్య ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు.అనంతరం సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు భూముల రామ్మోహన్,సైండ్ల మొండయ్య,శ్రీపతి బాబురావు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సతిని వేధించిన పతికి జైలు శిక్ష

**ముస్తాబాద్,సెప్టెంబర్3(సూర్య రేఖ):**గృహ హింస కేసులో భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడింది.ముస్తాబాద్ ఎస్సై కథనం ప్రకారం.. గూడెం గ్రామానికి చెందిన సడిమెల రామచంద్రము తన భార్య కనుకవ్వను గతంలో వేధించాడని,దారుణంగా కొట్టాడని,కనుకవ్వ2016 లో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.అప్పటి ఎస్సై ప్రవీణ్ కేసును దర్యాప్తు చేయగా,ఆ ఫిర్యాదును 12 మంది సాక్షులతో కోర్టులో ప్రవేశపెట్టగా రామచంద్రంపై నేరం రుజువు కావడంతో మూడు సంవత్సరాల జైలు శిక్ష,రూ.10 వేల జరిమానా విధించారు.


## ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్3(సూర్యరేఖ)** జిల్లాలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న వరదనీటి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న ఎస్ఆర్ఎస్పీ,కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక పెరుగుతుందని,ఈ నేపథ్యంలో జిల్లాలో కురిసిన వర్షాలతో వాగులు,చెరువుల నుండి సైతం వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ఇన్ ఫ్లో అధికంగా ఉంటుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ప్రాజెక్టు నుండి నీటి అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు.లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కుమారస్వామి, శివ ప్రసాద్



**మందమర్రి,సెప్టెంబర్3(సూర్యరేఖ)** బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మార్త కుమారస్వామి,కోలేటి శివప్రసాద్ లను నియమిస్తూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి మార్త కుమారస్వామి,కోలేటి శివప్రసాద్ లకు బుధవారం నియామక పత్రాలను అందజేశారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

**గర్మిల్లా గణేష్ మండలి సభ్యులు**




**మంచిర్యాల,సెప్టెంబర్ 3(సూర్యరేఖ)** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంచిర్యాల గర్మిల్లా హనుమాన్ దేవాలయం సమీపంలో శ్రీ హనుమాన్ గర్మిల్లా గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమిటీ సభ్యులు బుధవారం ప్రత్యేక పూజలు,భజనలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.పట్టణానికి చెందిన వివిధ వార్డులకు చెందిన ప్రజలు,భక్తులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అన్ని ధానాలలో మిన్న అన్నదానం గొప్ప దానం అని,అన్నం పరబ్రహ్మ స్వరూపం అని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ గర్మిల్లా గణేష్ మండలి కమిటీ సభ్యులు రాయిల్లా వెంకట్ రెడ్డి,అకేనపెల్లి మధు,కళ్యాడపు నారాయణ,పుప్పాల హరీష్,ఆంజన రావు,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు..

**బాలాపూర్ గణనాధున్ని దర్శించుకొని,నిమజ్జన మార్గాన్ని పరిశీలించిన విద్యుత్ అధికారులు**



**జల్ పల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** బాలాపూర్ గణేష్ నిమజ్జన సందర్భంగా విద్యుత్ సమస్యలు కలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ ఆపరేషన్ నరసింహులు అన్నారు.ఈ మేరకు బుధవారం బాలాపూర్ బడా గణేశున్ని విద్యుత్ అధికారులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. అనంతరం బాలాపూర్ గణేష్ నిమజ్జన మార్గాన్ని రంగారెడ్డి జోన్ సీఈ పాండ్యా నాయక్,రాజేంద్రనగర్ విద్యుత్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్ కందుకూరు డిఇ గోపాలకృష్ణ, మామిడిపల్లి ఏడిఈ శంకర్,పహాడిషరీఫ్ ఏఈ సత్యనారాయణ బాలాపూర్ ఏఈ రాజు,విద్యుత్ సిబందితో కలసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...బాలాపూర్ గణేష్ నిమజ్జనం సందర్భంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.విద్యుత్ వినియోగానికి సంబంధించి ట్రాన్స్ఫార్మర్ల దగ్గర సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు తెలిపారు.వేలాడే కేబుల్ తీగలను తొలగించి, ఎక్కడైనా పాడైన స్తంభాలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు.గణేష్ నిమజ్జనంలో ప్రజలకు,నిమజ్జనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాలాపూర్ గణపతి మండపాల దగ్గర,నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు.విద్యుత్ సరఫరాలో నిర్లక్షంగా ఉండకూడదని సిబ్బందికి సూచించారు.నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయము లేకుండ చూస్తామని తెలిపారు.

## యువకుడి మృతదేహం వెలికితీత..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** హిమాయత్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న ఆరిఫుద్దీన్ మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బుధవారం వెలికితీసారు.ఉప్పర్ పల్లికి చెందిన ఆరిఫుద్దీన్ కు రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయింది.దీంతో అప్పటినుంచి ఇంట్లోనే ఉంటున్నాడు.మంగళవారం ఉదయం మనస్థాపం చెంది హిమాయత్ సాగర్ జలాశయంలోకి దూకాడు.మంగళవారం నుంచి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టింది.బుధవారం ఉదయం ఆరిఫుద్దీన్ శవాన్ని వెలికితీసారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ వినాయక విగ్రహ దాత పంజా విజయ్ కుమార్ కు సన్మానం..




**నిజాంపేట,సెప్టెంబర్3(సూర్యరేఖ)** మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీ రెండో వార్షికోత్సవంలో భాగంగా భారీ గణనాథుని విగ్రహ దాత మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,విఘ్నేశ్వరునికి గజమాలను సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.అనంతరం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూవుల ఐక్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.గ్రామంలో పెద్ద విగ్రహం ఏర్పాటు చేసుకోవడంపై వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు.ఉత్సవ కమిటీ ఐక్యత ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,రంజిత్ గౌడ్,మావురంరాజు,ఫాజిల్,సిద్దిక్,ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్,నాయిని లక్ష్మణ్,లాయర్ వినోద్,నవీన్ రెడ్డి,రాకేష్,నాయిని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ సమస్యలపై సిపిఎం రాస్తారోకో



**బెల్లంపల్లి,సెప్టెంబర్3(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య లోపాలు,రోడ్ల దుస్థితి,చెత్త సమస్యలపై సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.ఇటీవలి వర్షాలతో పట్టణంలోని అనేక ప్రాంతాల్లో మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం,దోమల మందు వాడకపోవడం వలన అనారోగ్య భయాలు పెరుగుతున్నాయని నేతలు తెలిపారు.ప్రత్యేకంగా బాలికల హాస్టల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,డంపింగ్ యార్డు పరిసరాల్లో విద్యార్థులు రోగులు,ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. బాలాజీ థియేటర్ నుంచి బజార్ ప్రాంతం వరకు రోడ్లు గుంతలతో నిండిపోవడంతో ప్రయాణికులు ప్రాణాల మీదకు తెచ్చుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ప్రజల ఇబ్బందులు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంకె రవి,గుమాస అశోక్,దుంపల రంజిత్ కుమార్,చల్లూరి దేవదాస్,దాగం శ్రీకాంత్,కొండపర్తి లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణనాధున్ని దర్శించుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ఖైరతాబాద్ గణనాధుని ఆశీస్సులను పొందడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేశ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన ఖైరతాబాద్ మహా గణపతిని పూజా కార్యక్రమానికి ఆయన హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు.ప్రత్యేక పూజలో భాగంగా విఘ్నేశ్వరునికి ఆయన చేతుల హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో లంబోదరుడు ప్రజలందరి ఆశీర్వదించాలని,నిమజ్జన ప్రక్రియను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ అధికారులకు సహకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.

# నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి





హిందూ ఉత్సవ కమిటీ సమావేశంలో వక్తలు

**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గణనాధుని నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని హిందూ ఉత్సవ కమిటీ సమావేశంలో వక్తలు,అధికారులు సూచించారు. బుధవారం శ్రీవెంకటేశ్వర దేవాలయంలో పట్టణ హిందూ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో పట్టణంలోని గణేష్ మండపాల,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో నిర్వహించిన సమావేశం లో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ,సింగరేణి అధికారులు,మున్సిపల్ కమిషనర్ రాయలింగు ఎలక్ట్రికల్ శాఖ ఏఈ,సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్,వేద పండితులు గోవర్ధనగిరి అనంత ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని గణేష్ మండలి వారికి ఉన్న సమస్యలను ఇబ్బందులను ఉత్సవ కమిటీ దృష్టికి తీసుకురాగా దానిపై చర్చించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు సొతుకు సుదర్శన్,బండారి సూరిబాబు, తిరుపతిరెడ్డి మంద తిరుమల్ రెడ్డి,పట్టణంలోని అన్ని గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు..

ప్రజలకు సూచనలు జారీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**రామయంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)**

వినాయక నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీడి.వి.శ్రీనివాస రావు తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లపై బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీడి. వి.శ్రీనివాస రావు వినాయక నిమర్జన వెళ్ళ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ...జిల్లాలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా భద్రతగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ వెల్లడించారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి విభాగం అప్రమత్తంగా పని చేయాలని ఆయన ఆదేశించారు.పోలీసులు సూచించిన ప్రదేశాలలోనే విగ్రహ నిమజ్జనం చేయాలని అధికారులు సూచించని ప్రదేశాలకు వెళ్లరాదని స్పష్టం చేశారు. నీటి లోతు తెలియని ప్రాంతాల్లో కి వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్నారులను నీటి దగ్గర ఒంటరిగా వదిలేయ కుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మద్యం సేవించి నిమజ్జనానికి రావడం,హంగామా చేయడం నేరమని,అలాంటి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డీజేలు భారీ సౌండ్ సిస్టమ్స్ వాడటానికి అనుమతి ఇవ్వబడదని,ఎవరైనా ఆనియమాన్ని అతిక్రమిస్తే పరికరాలు స్వాధీనం చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాఫిక్ పోలీసు లు ప్రత్యేక డైవర్షన్లు అమలు చేస్తారని వాహనదారులు పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి,పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడా లైటింగ్ స్పాట్‌లైట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహిళలు,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున షీటీమ్స్ ప్రత్యేక పర్యవేక్షణలో ఉంటాయని ఆయన అన్నారు. అసభ్యకర ప్రవర్తన ఏవిధంగానూ సహించబోమ ని హెచ్చరించారు.పెద్ద విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ వైర్లపై జాగ్రత్తలు పాటించా లని, అవసరమైతే సంబంధిత శాఖల సహాయం తీసుకోవాలి..వాహనాల విషయానికి వస్తే, కండీషన్‌లో లేని వాహనాలను నిమర్జనాల కోసం ఉపయోగించవద్దని,మంచి కండిషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే వినియోగించాలన్నారు. ముఖ్యంగా అనుభవజ్ఞులైన,లైసెన్స్ పొందిన డ్రైవర్లతోనే వాహనాలను నడపాలని స్పష్టంగా




ఆదేశించారు. నిమర్జన ఉత్సవాలు ఆనందకరంగా సాగాలంటే ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటించాలని పోలీసులు చేస్తున్న బందోబస్తుకు ప్రజలు సహకరిస్తే వినాయక నిమజ్జనాలు విజయవంతంగా,సురక్షితంగా పూర్తవుతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.


# గ్రామ పాలనాధికారుల నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్

**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గ్రామీణ స్థాయిలో పరిపాలన సులభతరం చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామకం సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నియామక ఉత్తర్వుల పంపిణీ,మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 5వ తారీఖున హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమైనదిగా భావించి తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇన్చార్జి మంత్రులు,స్థానిక మంత్రులు శాసన మండలి సభ్యులు,శాసనసభ్యులు,ప్రజా ప్రతినిధుల కు ఆహ్వానాలు పంపించాలని తెలిపారు.



కార్యక్రమానికి హాజరయ్యే నియమించబడిన గ్రామ పాలన అధకారులను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లా నుండి హైదరాబాద్ లోని హైటెక్ సిటీకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని సకాలంలో నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ పాలన అధికారులు గా నియమించబడే వారికి తమ స్వగ్రామం మండలం,నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వకూడద ని దివ్యాంగులు, ఒంటరి మహిళలు దంపతులకు నిర్దిష్ట పరిస్థితులలో విశేష మినహాయింపులు ఇవ్వవచ్చని,సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా, బంధనలకు లో బడి నిర్వహించాలని,ప్రతి క్లస్టర్ కు తగిన అభ్యర్థి ని నియమించేందుకు జిల్లా కలెక్టర్ సమీక్షించాలని





తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ లో జరగనున్న నియామక ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉప తహసిల్దార్,ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు. ఈనెల 5వ తారీకు ఉదయం 8.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని,గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాజీపల్లిలో వన దుర్గభవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...




**కొల్చారం,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)**కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో బుధవారం వన దుర్గభవాని యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కౌడిపల్లి కృష్ణ, కౌడిపల్లి ఏగొండ, తిమ్మక్కపల్లి యాదగిరి, తిమ్మక్కపల్లి నర్సింలు,కొంగోటి వీరేశం,చింతకింది రాజు,చింత కింది మహేష్,తిమ్మకపల్లి దుర్గాప్రసాద్, కోరంపల్లి సాయి కుమార్,చిన్తకింది మల్లేశం, చింతకింది కృష్ణ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ ఫ్రెండ్ యూత్ గణనాథుడు..



**నిజాంపేట,సెప్టెంబర్3(సూర్యరేఖ)**మండల కేంద్రంలో రాయల్ ఫ్రెండ్స్ యూత్ మూడో వార్షికోత్సవంలో భాగంగా గణనాథునికి యూత్ సభ్యులు ప్రతిరోజు ధూప దీప నైవేద్యమును సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా గణపతిని ప్రతిష్టించుకున్నామని,ఆ విఘ్నేశ్వరుని కృపతో గ్రామ ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాయల్ యూత్ సభ్యులు బన్నీ గౌడ్,శ్రావణ్ శివ,శివ కృష్ణ రితీష్,విజయ్, రాజేష్,నందు,మనోజ్,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ్ ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు కొప్పుల శ్రవణ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రవణ్ ఫ్యామిలీ దాబా అండ్ రెస్టారెంట్ ను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించాడు.అనంతరం యాజమాన్యనికి శు భాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి మోటార్స్ షోరూంను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే.



**పెద్దపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో నూతనం గా ఏర్పాటు చేసిన పద్మావతి మోటార్స్ ఈవి స్కూటీ షోరూంను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరి యు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేటబికొడంగల్ ఎత్తి పోతలకు వ్యతిరేకం కాదు

**రైతులకు ఎకరాకు 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలి..**

**నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి**



**నారాయణపేట,సెప్టెంబర్03 (సూర్యరేఖ)** నారాయణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకానికి బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని,ఈ పథకం వల్ల భూములు కోల్పోతున్న రైతులు కోరుతున్నట్లుగా ఎకరానికి 35 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు.ఈసందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... నారాయణ పేటబికొడంగల్ ఎత్తి పోతల పథకంలో నారాయణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్ నారాయణపేట దామరగిద్ద,మద్దూర్ మండలాలకు మాత్రమే ప్రయోజనం కలిగి మిగతా మండలాలకు చుక్క నీరు రానప్పటికీ బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాజెక్టుకు అడ్డు చెప్పడం లేదని,అదే సందర్భంలో నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాలకు ప్రయోజనం కలిగే పాలమూరు బిరంగారెడ్డి ఎత్తిపోతలపథకాన్ని కూడా పూర్తి చేస్తే జిల్లా మొత్తంసస్య శ్యామలమవుతుందని అన్నారు.ఇప్పటికే 95 శాతం పూర్తయిన పాలమూరు బికొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులకు ప్రలోభాలకు గురిచేసే ఉత్తి మాటలను కట్టబెట్టి ఇతర నియోజకవర్గాల్లో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఆదుకోవాలని కోరారు.

**కవిత సస్పెన్షన్ను స్వాగతిస్తున్నాం.**

బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుం ట్ల కవిత సస్పెన్షన్ను నారాయణపేట జిల్లా పార్టీ స్వాగతిస్తుందని జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. బుధ వారం ఆయన నారాయణపేట లో విలేకరులతో మాట్లాడుతూఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు,కొ నసాగిస్తున్న పార్టీ వ్యతి రేక కార్యక లాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయనీ గుర్తించిన అధిష్ఠానం ఈ విషయాన్నితీ వ్రంగా పరిగణిస్థూ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీ ఆర్ నిర్ణయం తీసుకున్నారనీ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీ అని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కవిత సస్పెన్షన్ ద్వార ఇది కుటుంబ పార్టీ కాదనే విషయంకను విప్పు కలుగుతుందనిభావిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఒక క్రమ శిక్షణగల పార్టీ అని,ఇందులో తప్పు చేసిన వాళ్ళు ఎంత పెద్ద వాళ్ళు అయినా సరే పార్టీ నుంచి పక్కకు తప్పించడం జరుగు తుంద నేవిషయం కవిత సస్పెండ్ నిదర్శనంగ నిలుస్తుం దన్నారు.ఇక పైన ఎవరు పార్టీ ఆదే శాలను దాటి ప్రవర్తించరాదని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్






**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్..**

**జిల్లా కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..**

**గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు..**

**నారాయణపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు రక్షణ,సెన్సాఫ్ సెక్యూరిటీ,భద్రతా భావం కల్పించడం కోసం ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , జిల్లా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి నారాయణపేట జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యనారాయణ చౌరస్తా నుండి ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి,గణేష్ మార్గం నుండి,అంబా భవాని టెంపుల్,మహంకాళి టెంపుల్,మాసు మల్లీ దర్గా హజారీ హెూటల్ బార్పేట్ బువ్వమ్మగుట్టదర్గా గుడ్ లక్ కమాన్,సరఫ్ బజార్,మెయిన్ చౌక్ గొడుగు గేరీ,ఓల్డ్ బస్టాండ్ ఆర్డిఓ ఆఫీస్ ఎస్పీఆఫీస్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...గణేష్ నవరాత్రి ఉత్సవాలు నారాయణపేట జిల్లాలో మొదటగా ఉట్కూరులో 4,5 వ,తేదీలో నారాయణపేటలో 5,6వతేదీలో నిర్వహించడం జరుగుతుంది.అలాగే 8 9వ,తేదీ ల్లో మిలాద్–ఉన్– నబి ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నందున ఉత్సవాల సమయంలో ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పండగలను సోదర భావంతో శాంతి యుతంగా జరుపుకో వాలని పండుగల సమయంలో కుల మతాల కతీతంగా మతసామరస్యాన్ని చాటాలని ఎస్పీతెలి పారు. గణేష్ ఉత్సవాల శోభ యాత్రలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఉత్సవాలలో ఎవరైనా గొడవలు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవ డం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.ఫ్లాగ్ మార్చ్ లో అదనపు ఎస్పీ.ఎండి రియాజ్ హూల్ హాక్,డి.ఎస్.పి నల్లపులింగయ్య సీఐ శివశంకర్,ఆర్ ఐ నరసింహ ఎస్సైలు,టిఎస్ఎస్ పిప్లటున్స్,జిల్లా ఆర్మూడు రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పునర్నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

**జాతీయ రహదారిపై అప్పాజీపల్లి గ్రామస్తుల ధర్నా..**

**కొల్చారం,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జాతీయ రహదారి పునర్నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని బుధవారం మెదక్ –హైదరాబాద్,765డి జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టిన అప్పాజీపల్లి గ్రామ రైతులు.గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయంలో జాతీయ రహదారి పునర్నిర్మాణంలో భాగంగా అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులకు సంబంధించి భూములు కోల్పోయారు. వారికి అప్పటి శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి సుమారు 40 వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయిస్తానని,అలాగే పాత రోడ్డు స్థలాన్ని వాడుకోవచ్చునని హామీ ఇచ్చారు.ఇది





ఇలా ఉండగా మంగళవారం రెవెన్యూ అధికారులు పాత రోడ్డు స్థలంలో కడీలు వేయడంతో ఆగ్రహించిన రైతులు బుధవారం ఉదయం రాస్తారోకో చేపట్టారు.దీంతో రోడ్డుకిరువైపులా భారీగా ట్రాఫిక్ జామైంది.దీంతో స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని కలెక్టర్ తో మాట్లాడుతామని హామీ ఇచ్చి రాస్తారోకో విరమింప చేశారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని మాకు న్యాయం చేయాలని తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

## ఏసీబీకి పట్టుబడ్డ శ్రీనివాస చారి.



**కామారెడ్డి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాసచారి ఓ వ్యక్తి నుంచి 7500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఒకరు నగరంలో ఓ పండ్ల దుకాణం ఏర్పాటు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోగా పర్మిషన్ ఇవ్వడానికి మున్సిపల్ రెవెన్యూ అధికారి శ్రీనివాసచారి బాధితుడి వద్ద లంచం డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది.బాధితుడు ఎన్నిసార్లు అధికారి వద్దకు వెళ్లిన పర్మిషన్ కోసం అభ్యర్థించిన లంచం డబ్బులు ముట్టనిదే పరిమిషన్ ఇచ్చేది లేదని,తెగేసి చెప్పడంతో విధిలేక అధికారులతో బాధితుడు లంచం డబ్బు విషయంలో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాడు. తనకు పర్మిషన్ ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసి ఇబ్బందులు సృష్టించిన అధికారిని ఏసీబీకి పట్టి ఇవ్వాలని నిర్ణయానికి వచ్చిన బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను కలిసి గోడు వెళ్ళబోసుకున్నాడు.మునిసిపల్ రెవెన్యూ అధికారిని ఏసీబీకి పట్టించేలా ఏసీబీ అధికారులు బాధితులతో కలిసి వ్యూహరచన చేశారు.బుధవారం బాధితుడు మున్సిపల్ రెవెన్యూ అధికారి శ్రీనివాసచారి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చాంబర్లో 7500 లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ కూడా ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు 12వ తేదీ వరకు..




**బెల్లంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈనెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్,కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం తెలిపారు.బీఏ,బీకాం,బీఎస్సీ కోర్సులకు ఇంటర్మీ డియట్,ఓపెన్ ఇంటర్,రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు అర్హులు.అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని ప్రింట్ అవుట్తో పాటు సంబంధిత సర్టిఫికెట్లు కళాశాలలో సమర్పించాలని సూచించారు. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు ఈ కేంద్రం ద్వారా పట్టాలు పొందుతున్నారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96402797 66,9502262490 నంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యాన వర్సిటీ ఆధ్వర్యంలో మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం..






**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మహిళా రైతులను ప్రోత్సహించి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ డి.లక్ష్మీనారాయణ అన్నారు.ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి,మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారు సంయుక్తంగా వ్యవసాయ,ఉద్యాన పంటలపై మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉద్యాన విశ్వవిద్యాలయం ఆయన,జోనల్ రీసర్చ్ హెడ్ డాక్టర్ బి.అనిత కుమారితో కలిసి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముల్కనూరు గ్రామం భీమదేవరపల్లి మండలం హన్మకొండ జిల్లాకు చెందిన 40 మంది మహిళా రైతులు పాల్గొన్నారు. మహిళా రైతులకు పండ్ల తోటల పెంపకం,నేల ఆరోగ్య సంరక్షణ చీడపీడల సమగ్ర యాజమాన్యం,పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం,గొర్రెల పెంపకం మొదలైన రంగాలకు చెందిన నిష్ణాతులతో శిక్షణ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభావతి,డాక్టర్ వెంకట రమేష్ పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫాం, బూట్లు ఇవ్వాలి..

సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్



**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రతి సంస్థకు భద్రత విభాగం కీలకమని,అలాంటి సెక్యూరిటీ సిబ్బందికి వృత్తిపరమైన రూపాన్ని అందించే యూనిఫాం,బూట్లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.బుధవారం పరేడ్ సందర్భంగా సెక్యూరిటీ సిబ్బందిని సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...క్యాడర్ స్కీం ప్రమోషన్లు ఇప్పిచ్చామని గొప్పలు చెప్తున్నా ఏఐటియుసి నాయకులు భద్రత సిబ్బందికి బూట్లు,యూనిఫామ్ క్లాత్ ఇప్పటివరకు ఇవ్వకున్నా పట్టించుకోవడం లేదన్నారు.ఒకవైపు సంస్థలో తగ్గిపోతున్న సెక్యూరిటీ సిబ్బందిని పెంచుకోవడంపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని,గత పది సంవత్సరాలకు పైగా నూతన సిబ్బంది నియామకం చేయలేదని,ఉన్నవారితోనే కాలం గడుపుతున్నారని పైగా ప్రైవేటు సెక్యూరిటీని పెంచుకోవడంలో ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రతి సంస్థకు భద్రత విభాగం చాలా కీలకమని, ఇప్పటికైనా యాజమాన్యం సెక్యూరిటీ విభాగాన్ని పటిష్టం చేసేలా కొత్తగా వస్తున్న యువతతో భర్తీ చేయాలని,వారు విధులు నిర్వహిస్తున్న చెక్ పోస్టులలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని అన్నారు.మరోవైపు ఏఐటీయూసీ నాయకులకు గుర్తింపు సంఘంగా వారి బాధ్యతను గుర్తు చేస్తే వారు విమర్శలు అనుకుంటున్న తీరు సరైనది కాదని,లాభాలను ఇప్పటికి చెప్పకుండా ఆలస్యం చేస్తున్న యాజమాన్య తీరును వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం అన్ని కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి పోరాటానికి పిలుపులు ఇవ్వాలని అల్లి రాజేందర్ సూచించారు.

## గణనాథుని అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా



**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామంతపూర్ లో అంబేద్కర్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ వారు వంగాల సంతోష్ గుప్తా,ను ఘనంగా సన్మానించి, గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అర్జున్,మాజీ అధ్యక్షులు జంగయ్య, సంఘం సభ్యులు నరేష్,జంగయ్య,ముత్యాల పాండు,బిజెపి నాయకులు శైలేందర్ మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో వినాయకుడి లడ్డూ వేలం రికార్డు ధర..



**రామాయంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సగర గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూ వేలం పాట రికార్డు స్థాయి పలికింది.ఈ వేలం పాటలో అందుగుల ప్రశాంత్ మొదట రూ.60వేలకు పాడగా,వగ్గు కుమార్ సాగర్ రూ.1,00,001ఒక్క రూపాయికి పాడారు.చివరగా చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన డ్యాపా శిరీష బాబు దంపతులు రూ.1,00,116 రూపాయలకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్ సాగర్ కృష్ణసాగర్,కుమార్ సాగర్,చింటూ సాగర్ శ్రీనుసాగర్వంశీ సాగర్,అజయ్ సాగర్,పవన్ సాగర్,స్వామి సాగర్,రమేష్ సాగర్,సాయిసాగర్, గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాధుని పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ లో గల బ్రహ్మంగారి దేవాలయంలో హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు,హారతి కార్యక్రమం నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు.గణపతి ఉత్సవ వేడుకల్లో కాలికి గజ్జె కట్టి నృత్యం చేసిన చిన్నారులను హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్,మహిళా కమిటీ నేతలు సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముత్యాలభాస్కర్,రాజు,శశిధర్,నేహాల్ సింగ్ సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులలో జాప్యం త్వరగా పూర్తి చేయాలని ప్రయాణికులు వేడుకోలు..




**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోయిన సంగతి తెలిసిందే.ఈ బ్రిడ్జి కుంగిపోవడంతో రామాయంపేట నిజాంపేటకు రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.దీంతో ఆర్అండ్ బి అధికారులు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక తారు రోడ్డును ఏర్పాటు విషయంలో జాప్యం చేస్తున్నారని, త్వరితగతిన పనులు చేపట్టి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

## నిమజ్జనానికి సిద్ధమవుతున్న భారీ గణనాథుడు..




**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీవినాయక ఉత్సవ కమిటీ రెండో వార్షికోత్సవంలో భాగంగా భారీ గణనాథుని ప్రతిష్టించుకోవడం జరిగింది.ప్రతిరోజు ఆ వినాయకునికి దూపదీప నైవేద్యాలతో పూజలు అందిస్తున్నామన్నారు.గురువారం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ వినాయకుని నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ సారి ట్రస్సు డిజె సౌండ్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, సాంప్రదాయ పద్ధతి నృత్య ప్రదర్శన మధ్య నిమజ్జన కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ సభ్యులు శ్రీకాంత్ గౌడ్,రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్,ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్,ప్రణయ్ గౌడ్,మావురంరాజు,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బండారి ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్




**రామాయంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఇటీవల కరికి బాబు మృతి చెందాడు.విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కరికి బాబు కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు.మృతి చెందిన కరికి బాబు కుటుంబానికి ఆయన ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రూ.5వేలు నగదు,25 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతాల స్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విద్యాసాగర్,మండల నాయకులు మామిడి సిద్ధిరాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల అంజయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం సురేష్,యూత్ అధ్యక్షులు మామిడి సతీష్, ప్రధాన కార్యదర్శి కరికి రాజు,చాకలి భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన కార్వాన్ బిసీ ఐఖ్య వేదిక కమిటీ..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కార్వాన్ రామ్ సింగ్ పురలోని ప్రాచీన గణేష్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమంలో కార్వాన్ బిసీ ఐఖ్య వేదిక కమిటీ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులని ఆలయ కమిటీ చైర్మన్ ఎం.పురుషోత్తం శాలువాలతో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె.అనిల్ కుమార్,ప్ర.కార్యదర్శి అంబటి శ్రీనివాస్,లీగల్ అడ్వైజర్ వేణుగౌడ్,ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేష్,జాయింట్ సెక్రటరీలు నర్సింగ్ ఎ.రాకేష్ కుమార్,యశ్వంత్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలసిన ప్రభు పూజారి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావును బిజెపి సీనియర్ నాయకులు కాంత అర్వన్ కుమార్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహకార దర్శి ప్రభు పూజారి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# రామాయంపేట మండలంలో రోడ్ల పునరుద్ధరణకు ఆదేశాలు..




**రామాయంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రామాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల ఇళ్లు కూలిపోవడం జరిగింది.ముఖ్యంగా క్యాటరల్ గ్రామం నుండి పర్వతాపూర్,కిషన్ తాండా,గంగ్య తాండా,లాఖ్యా తాండాకు వెళ్లే రహదారి మరియు లక్ష్మాపూర్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లే దారి పూర్తిగా ధ్వంసమైంది.రోడ్లు పునరుద్ధరించడానికి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో బుధవారం బీజేపీ రామాయంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు రఘునందన్ రావుకి వినతిపత్రం సమర్పించారు. ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి మెదక్ జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి,ఇప్పటికే విడుదలైన నిధులను వెంటనే వినియోగించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రావుల బాలరాజ్. కాసుల స్వామిముదిరాజ్ నాగరాజ్,రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్..




**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన జాల భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కిలో బియ్యం అందించారు.అలాగే చల్మెడ గ్రామానికి చెందిన కంపె ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి 5వేలతో పాటు 25 కిలో బియ్యాన్ని అందించారు.అనంతరం నిజాంపేటలోని మాల గల్లీలో వీధిలైట్లు లేక అంధకారంలో ఉంటున్నామని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి నవతెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, తీసుకెళ్లగా వెంటనే స్పందించి గల్లీకి 4ఎల్ఈడీ లైట్లు అందించడం జరిగింది.ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంల నిరుపేదలకు ఆర్థిక సహాయాలు అందిస్తున్న మోహన్ నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజా మహేందర్, ముత్యంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,బాజా రమేష్,బొమ్మన మల్లేశం శ్రీనివాస్,గరుగుల శ్రీనివాస్ సుధాకర్ రాజు నాయక్ బాబునాయక్,కాకి రాజయ్య తుమ్మల రమేష్,కాకి శీను,తదితరులు ఉన్నారు.

# రైల్వే డబ్లింగ్ లైన్ విస్తరణ పరిశీలన





**రామయంపేట,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** ముద్కేడ్ మెడ్చల్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ పరిధిలో భూసేకరణ పనులను బుధవారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్(ఆర్డీవో)రైల్వే ఇంజనీర్‌తో కలిసి పరిశీలించారు.పరిశీలనలో అధికారులు స్థానిక రెవెన్యూ సిబ్బందిని భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.రైల్వే ట్రాక్ విస్తరణతో రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని,రాబోయే కాలంలో ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఆర్డీవో రమాదేవి, “ప్రాజెక్టు సాఫీగా ముందుకు సాగడానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిష్కారాలు అందిస్తామన్నారు.రైల్వే ఇంజనీర్“ఈ డబ్లింగ్ లైన్ పూర్తయితే రైల్వే రవాణా సమయం తగ్గుతుంది. సరుకు రవాణా,ప్రయాణికుల రవాణా రెండింటికీ ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

# బాలాజీనగర్ కాలనీ గణేష్ వేడుకల్లో అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శన




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలోని విగ్నేశ్వరుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.పూజల అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంపూర్ణమైన నాట్య నైపుణ్యంతో లయ,తాళం అభినయాలతో కళా క్షేత్రంగా మారిన గణేష్ మండప ప్రాంగణం ప్రేక్షకుల హర్షధ్వానాలతో దద్దరిల్లిపోయింది.చిన్నారుల ప్రతిభను చూసి ప్రేక్షకులు కళ్ళకు కనువిందుగాను,హృదయాలను మంత్రముగ్ధులను చేసిన సందర్భంగా నృత్యకారిణులను శాలువాలతో సన్మానించారు. కాలనీ ప్రముఖులు బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సురేందర్ రెడ్డి చిన్నారుల నృత్య బృందాన్ని పూలమాలతో ఘనంగా సత్కరించి,వారి బృందానికి ప్రోత్సాహక బహుమతిగా రూ.5 వేల నగదు పారితోషికం అందజేశారు.ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరిలోనూ కళల పట్ల అభిమానాన్ని పెంపొందించగా చిన్నారుల సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు తరచూ జరగాలని బాలాజీనగర్ కాలని వాసులు,పరిసర ప్రాంత ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శేరి రాంరెడ్డి,ఆడికే మల్లి కార్జున్ శర్మ,దేవేందర్,వెంకట్ రావు,రాజేందర్ సింగ్ మామిడి వెంకటేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** రామంతాపూర్ మెయిన్ రోడ్ శ్రీలక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమార్ట్ పక్కన కామేశ్వరరావు, వెంకట్రావ్,ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాధునికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దవిడ బోయిన గిరిబాబు,లు ప్రత్యేక పూజలు చేశారు.పూజల అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.వినాయక నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు.

## ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం,చిల్కానగర్ ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసినా గణనాథులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.రాజు,ఈఈ హరిలాల్ డిఈ. వెన్నెలగౌడ్,ఏఈలు,జిహెచ్ఎంసి సిబ్బంది,కాంట్రాక్టర్లు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, బుద్ధం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్,బాలు,బంటి వినాయక మండప నిర్వాహకులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**రామాయంపేట,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని కోమట్పల్లి ఎక్కాల్దేవ్ బండ దగ్గర జాతీయ రహదారి-44పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వల్ల ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... హెడ్ కానిస్టేబుల్ విజయ ప్రభాకర్ పెట్రోల్ కార్ డ్రైవర్ ప్రశాంత్‌తో కలిసి విధుల్లో ఉన్న సమయంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3:56 సమయంలో అజయ్ అనే వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాడు.వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా,సుమారు 40-45 సంవత్సరాల మధ్యలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాల వల్ల అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు.శవాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ బాలరాజు తెలిపారు.

## లడ్డు పంపిణీ చేసిన.. పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్



**కామారెడ్డి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు షబ్బీర్ అలీ తనయుడు యువ నాయకుడు ఇలియాసలీ నేతృత్వంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా కామారెడ్డి పట్టణంలోని 31వ వార్డులో వినాయక మండపాలకు లడ్డు ప్రసాదాన్ని కామారెడ్డి జిల్లా పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్,లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ మాట్లాడుతూ...వినాయకుని ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.ఆయన చల్లని దీవెనలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మొక్కుకున్నట్లు తెలిపారు.

# సలాం పోలీస్..

**అకాల వర్షాల్లో ప్రజలకు అండగా రామాయంపేట పోలీసులు..**

**పోలీసులపై "సూర్యరేఖ" ప్రత్యేక కథనం..**







**రామాయంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు నగర జీవనాన్ని అతలాకుతలం చేశాయి. కాలువలు పొంగిపొర్లడంతో తక్కువ ఎత్తున్న కాలనీలు మునిగిపోయి వందలాది కుటుంబాలు ప్రాణభయంతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.ఈ క్లిష్ట పరిస్థితుల్లో ముందుకు వచ్చి ప్రజల ప్రాణాలను పోలీసులు కాపాడారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్,ఎస్.ఐ బాలరాజు తమ సిబ్బందిని ముందుండి నడిపిస్తూ పగలు రాత్రి తేడా లేకుండా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

**రిస్క్ తీసుకుని ప్రాణరక్షణ..**

నీటి మునిగిన వీధుల్లోకి ప్రవేశించి వృద్ధులను, మహిళలను,చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు







తరలించారు.పాఠశాలలో చిక్కుకుపోయిన విద్యార్థులను బయటకు తీసుకొచ్చి తల్లిదండ్రుల ఆందోళన తొలగించారు.వర్షాల మధ్య ఒక్క క్షణం కూడా వెనుకాడకుండా పోలీసులు సేవలందించడం ప్రజల హృదయాలను తాకింది.

**ప్రజల కృతజ్ఞత..**

"పోలీసులు లేకపోతే మా కుటుంబం బతికేది కాదు. మమ్మల్ని ప్రాణాలకు భయపడకుండా రక్షించారు.ఈ ఋణం మాకు ఎప్పటికీ మరవలేనిది" అని బస్తీ వాసులు కన్నీటి కళ్ళతో చెప్పారు.మా పిల్లలు స్కూల్లో చిక్కుకుపోయారు. వెంటనే పోలీసులు వచ్చి వారిని రక్షించారు.మా కోసం వారు ప్రాణరక్షకులుగా నిలిచారని స్థానిక పిల్లల తల్లులు భావోద్వేగానికి లోనయ్యారు.

**అధికారుల ప్రశంసలు..**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజల ప్రాణాలను కాపాడడంలో రామాయంపేట పోలీసులు చూపిన ధైర్యం నిజంగా ప్రశంసనీయమైంది. ఇతరులకు ఆదర్శం."అని అభినందించారు.

హనుమంతరావు మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ దంతపల్లి...

ఎమర్జెన్సీ సమయంలో పోలీసులు చూపిన స్పందన సమాజానికి స్ఫూర్తిదాయకం.వారు కేవలం చట్టం అమలులోనే కాకుండా ప్రాణరక్షకులుగా నిలిచారని అన్నారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది.

ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ తోని గండ్ల

అకాల వర్షాల మధ్య ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు అండగా నిలిచిన రామాయంపేట పోలీసులు చూపిన త్యాగం,సేవలు ఎన్నటికీ మరువలేనివి,వారి కృషి రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల పాత్రకు ఒక నిదర్శనంగా నిలిచింది.

# నిజాంపేట నస్కల్ బ్రిడ్జి పనులు ప్రారంభించేదెప్పుడు.?

**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గత వారం క్రితం కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మండల కేంద్రంలోని మల్కాచెరువు వద్ద మత్తడి ఉధృతంగా ప్రవహించడంతో వరద తాకిడికి బ్రిడ్జి కొట్టుకుపోవడం జరిగింది.దీంతో నిజాంపేట గ్రామ రైతులతో పాటు నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నస్కల్ గ్రామ ప్రజలు ప్రతి నిత్యం మండల కేంద్రానికి రావాలంటే నగరం చల్మెడ, గ్రామాల నుండి వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు బంద్ అయి వారం రోజులు గడిచిన జిల్లా కలెక్టర్ వచ్చి సందర్శించిన పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**బ్రిడ్జి పనులు ప్రారంభించడంలో జాప్యం ఎందుకు.?**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్**

నిజాంపేట మల్కాచెరువు వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి భారీ వర్షాలకు కూలిపోయి వారం రోజులు





గడిచిన ఇప్పటివరకు తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించడంలో అధికార పార్టీ నాయకులు అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. నస్కల్ మారుమూల గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే రాలేని పరిస్థితి నెలకొందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బ్రిడ్జిని సందర్శించి త్వరతగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆర్అండ్ బి అధికారులు ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం పెడచెవున పెట్టారన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే స్పందించి తాత్కాలిక రోడ్డు పనులను ప్రారంభించేలా చూడాలని,లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## కాప్రా చెరువు వద్ద నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యేను సన్మానించిన కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి,



**ఉప్పల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి (మూడవ సారి) కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆహ్వానం మేరకు కాప్రా చెరువు వద్దకు విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి వారు శాలువతో సన్మానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే కాప్రా చెరువు వద్ద వివిధ ప్రభుత్వ శాఖల వారిని కలిసి కాప్రా చెరువు వద్ద అన్ని ఏర్పాట్ల గురించి వారితో చర్చించారు.ఎమ్మెల్యే కాప్రా చెరువు వద్ద ఉన్నటువంటి పాంటులో వినాయకుని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పీసరి మల్లారెడ్డి,శ్రీరాములు, నాగరాజు గుప్తా శివరామకృష్ణ పవన్,సరిత, భానుమతి అమిత ,సురేష్ నాయక్,జైనీ రాజేశ్వర్ గుప్తా,బిక్షపతిగౌడ్ రోషన్ సరిత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో గోడపత్రిక ఆవిష్కరించిన సిఐ..




**రామాయంపేట,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)**రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈనెల 19,20,21తేదీలలో జరగనున్న ఫోటో ఎక్స్‌పో వివరాలతో కూడిన గోడపత్రికను రామాయంపేట సి.ఐ వెంకట్ రాజాగౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి అభివృద్ధికి ఇలాంటి ఎక్స్‌పోలు ఎంతో ఉపయోగకరమని అభినందించారు.కార్యక్రమంలో అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,ఉపాధ్యక్షులు నాని రాజ్‌కుమార్,కోశాధికారి చిన్న రామకృష్ణ,సభ్యులు సంతోష్ రెడ్డి,మల్లేశం, సర్దార్ నాయక్,వినోద్ నాయక్,శివానాయక్ శ్రీకాంత్, శ్యామ్ నరేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట పట్టణంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు..




**రామాయంపేట,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని సర్వేకుంటలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ బార్కెట్లు,లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం సజావుగా జరిగేలా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## బెల్లంపల్లి బస్టాండ్‌లో అన్ని బస్సులు ఆగేలా చర్యలు అవసరం



**బెల్లంపల్లి,సెప్టెంబర్3(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో బస్టాండ్‌కు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై ప్రజల తరపున అభ్యర్థి లక్ష్మణ్ ఎమ్మెల్యేను కలిసి వివరించారు. బస్టాండ్‌లోనే అన్ని బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యను గమనించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పట్టణ ప్రజలకు సౌకర్యం కలిగేలా కృషి చేస్తానని,అభివృద్ధి పనులు కొనసాగుతాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..బెల్లంపల్లి అభివృద్ధే మా లక్ష్యమని,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ కృషి చేస్తాం అన్నారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన,నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాంతి యూత్ క్లబ్ ఓల్డ్ మల్లాపూర్ కూరాకుల మల్లికార్జున్, టీం కైలాసగిరి హెచ్.బి కాలనీ డివిజన్,శ్రీసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్,భవానినగర్ కాలనీ కేఎల్.రెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ యువయూత్ అసోసి యేషన్ ఎస్.వి నగర్ కాలనీ భవానినగర్ కాలనీ,మిన్ను రాయ్ టీం కెఎల్ రెడ్డినగర్ కాలనీ,ఎస్.వి.నగర్ ఫేజ్-3,బాబీగౌడ్ టీం,ఓల్డ్ మీర్పేట్,ఎన్ఎఫ్ సి కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో గణనాథులకు అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏరియా నూతన జిఎంగా బాధ్యతలు స్వీకరించిన రాధాకృష్ణా







**మందమర్రి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా ఎన్.రాధాకృష్ణా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో ఎస్టేట్ అధికారిగా విధులు నిర్వహించిన రాధాకృష్ణా బదిలీపై మందమర్రి ఏరియాకు రావడంతో ఆయనకు ఏరియా జిఎం కార్యాలయ అధికారులు,సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య,ఐఈడి ఎస్.ఈ కిరణ్ కుమార్, మందమర్రి ఏరియా అన్ని డిపార్టుమెంట్ల హెచ్ఓడీలు నూతన జిఎంకు పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏరియాలోని అన్ని గనుల డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులతో గనుల డిపార్ట్మెంట్ల స్థితిగతులను జిఎం సవివరంగా అడిగి తెలుసుకున్నారు.ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత,రవాణా,సోలార్ విద్యుత్ ప్లాంట్ వివరాలు,ఏరియా స్థితిగతులను అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డిలు ఏరియా జనరల్ మేనేజర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సమన్వయంతో పని చేసి సంస్థ నిర్ధేశిత లక్ష్యాలు సాధిద్దామని అన్నారు.

# వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** నాచారం డివిజన్లోని గణేష్ మండపాలను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి వినాయకుడు అన్నపూర్ణకాలనీ పార్కులో ఏర్పాటు చేసిన వినాయకుడు,న్యూరాఘవేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని,ఎర్రకుంటలోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని, భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపం,స్నేహపురి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనల్ల పోచమ్మ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

### రామంతపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు

**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** శ్రీవినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామంతపూర్,నెహ్రూనగర్ లో శ్రీనల్ల పోచమ్మ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తాని కమిటీ వారు ఘనంగా సన్మానించి,గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వల్లపు జగన్ యాదవ్ మాణిక్యం లింగం,పిల్లి శ్రీనివాస్ యాదవ్ సంతోష్ కుమార్, తమ్మలి రవి,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి శీను,కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాద రహిత ఉత్పత్తి చేపట్టి సంస్థ పురోభివృద్ధిలో భాగస్వామ్యులు కండి..

ఏరియా జిఎం.రాధాకృష్ణ



**మందమర్రి,సెప్టెంబర్03 (సూర్యరేఖ)** ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేసి,ప్రమాదాలు లేకుండా బొగ్గు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాలని, తద్వారా సంస్థ పురోభివృద్ధిలో బాగస్తుల వ్వాలని ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణా పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే ఉపరితల గనిని బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణా సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను భద్రతకు సంబంధించి చేపట్టిన



రక్షణ చర్యలను పరిశీలించారు.జిఎంగా బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటి సారిగా కేకే ఓసీకి విచ్చేసిన ఏరియా జిఎం. రాధాకృష్ణకు కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, మేనేజర్ రామరాజు,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వెంకట శీధర్,లు శాలువా కప్పి,పూల మొక్క అందించి జిఎం రాధాకృష్ణకు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గని ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుని మండపంలో జీఎం ఎన్.రాధాకృష్ణ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం డంపర్స్ విభాగాన్ని పరిశీలించి,యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని బ్రేక్డౌన్లను తగ్గించి పరికరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆర్. విజయప్రసాద్ ఎస్ఈ(ఐఈ) కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓ గణపయ్య భక్తుల కష్టాలు తొలగించవయ్యా.. మిత్ర కృష్ణ.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** వినాయక చవితి పర్వదిన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కార్వాన్ రామ్ సింగ్ పుర ప్రాంతంలోని ప్రాచీన గణేష్ ఆలయంలో స్వామి వారికి దర్శించుకొన్నా మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రాచీన గణేష్ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ ఎం.పురుషోత్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)వారి కుమారుడు యువనాయకుడు అభిషేక్ కృష్ణ కలసి పూజలు నిర్వహించగా,ఆలయ కమిటీ చైర్మన్ ఎం.పురుషోత్తం శాలువాలతో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భముగా మిత్ర మాట్లాడుతూ...విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని,అందుకే దేవుళ్లలో మొదటి పూజలు ఆయనకు చేస్తూ ఆదిదేవుడుగా కొలుస్తారని అన్నారు.ఓ గణపయ్య భక్తుల కష్టాలు తొలగించవయ్యా అని వేడుకొన్నారు.

## అనిల్ గౌడ్,శైలజ దంపతులచే అన్నప్రసాదం..




**బెల్లంపల్లి,సెప్టెంబర్ 03 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామ శ్రీఅన్నపూర్ణ సమేత సోమేశ్వరాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా 108 నైవేద్యాలు సమర్పించి,నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.నవరాత్రుల ఎనిమిదో రోజు రామగోని గంగాధర్ కుమారుడు అనిల్ గౌడ్,శైలజ దంపతులచే అన్నప్రసాదం జరిగింది.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అశోక్ గౌడ్, గోడిశాల కిషన్ గౌడ్,గడ్డం సుదీర్ గౌడ్,గోడిశాల చంద్రశేఖర్ గౌడ్,గట్టు లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. రామగోని శైలజ, ఉమారాణి మాట్లాడుతూ...సోమేశ్వర ఆలయంలో అన్నదానంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి సురక్షితంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి



**నార్సింగి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని క్యాసంపల్లి చెరువు వద్ద నార్సింగి ఈఓ నాగభూషణం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసారు.నిమజ్జన ఏర్పాట్లను తహశీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీఓ ఆనంద్,ఎస్ఐ బీమరి సృజన,విద్యుత్ శాఖ ఏఈ సీ.హెచ్ స్వామి,ఇరిగేషన్ ఏఈ సాయికిరణ్,లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ...గురువారం నుంచి వినాయక నిమజ్జనాలు మొదలు కానుండడంతో నిమజ్జనాలు సురక్షితమైన వాతావరణలో జరిగేందుకు అన్ని శాఖల అధికారుల సహాయోగంతో తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.వాహనాలు వెళ్లడానికి రోడ్డును చదును చేయడంతో పాటు విద్యుత్ లైట్లు,తదితర అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. నిమజ్జనానికి వస్తున్న వారు సమ్యవనం పాటించాలని,ఉత్సవాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగడానికి తోడ్పాటు అందించాలని కోరారు. చెరువులు కుంటలు నిండుగా ఉన్నాయని,పిల్లలు పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎస్ఐ బీమరి సృజన మాట్లాడుతూ...ధ్వని కాలుష్యం కాకుండా నిర్దేశించిన స్థాయిలోనే సౌండ్ బాక్సులు వంటివి పెట్టుకోవాలని,మద్యం మత్తులో ఇతరులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించడం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చేయకూడదని,చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలను ముఖ్యంగా సామరస్యంగా నిర్వహించాలని కోరారు. మండలంలో ఎక్కువ శాతం వినాయకులను శోభాయాత్రను రాత్రి ప్రారంభించి, విరామం ఇచ్చి మరుసటి రోజు సాయంత్రం నిమజ్జనం చేస్తున్నారని,అలా కాకుండా నిమజ్జనాన్ని ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్వాహకులు నిమజ్జనం చేసే సమయాన్ని శోభాయాత్ర మార్గాన్ని ముందుగానే తమకు సమాచారం అందించాలని,విద్యుత్ ప్రమాదాలు సంభవించ కుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ స్వామి అన్నారు. యాత్ర సమయంలో అవసరం ఉన్న చోట్ల లైన్ క్లియరెన్స్ ఇవ్వడం లేదా ఇతర ఏర్పాట్లను చేయడానికి వీలు ఉంటుందని,స్వంత ప్రయోగాలకు ఎట్టి పరిస్థితుల్లో పూనుకోవద్దని తద్వారా ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు.

## ఉప్పల్ భగవత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్03 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఉప్పల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు,సిఐ నాయక్, వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్,డీజీఎం రజనీకాంత్ రెడ్డి మేనేజర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ మండపం స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మేకల వెంకట్రామి రెడ్డి(రాజ్యలక్ష్మి థియేటర్)వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీవాసులు, మహిళలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో భిన్నత్వంలో ఏకత్వంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**ఉప్పల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మతసామరస్యానికి ప్రతీకగా సాగే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ -5 వాసవినగర్ లోని గణేశ్ మండపం ఓఉదాహరణ. ఇక్కడ హిందువులతో పాటు ముస్లింలు కూడా 'బోలో గణేశ్ మహారాజ్ కీ జై' అంటూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటూ మతసామరస్యాన్ని చాటి చెప్తున్నారు.కాలేరు యమున బాయి ట్రస్ట్ ఛైర్మన్ కాలేరు జైనవీన్ అధ్వర్యంలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అసలైన తెలంగాణ సంస్కృతి ఇదే పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ సందర్భంగా కాలేరు జై.నవీన్ మాట్లాడుతూ... ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ అన్ని మతాల వారిని నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేలా అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు..



**పెద్దపల్లి,సెప్టెంబర్03,(సూర్యరేఖ)**వినాయక నవత్రులను పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దపల్లి రాఘవపూర్ మున్సిపల్ పరిధిలో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించాడు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపాడు.తదుపరి ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణరావును ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే..

**నిమజ్జనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు..**

**రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గణనాథుని ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షునితో కలిసి రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువును ఆయన సందర్శించారు.అనంతరం వినాయకుడి నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిమజ్జనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలన్నారు.అధికారులతో మాట్లాడి దాదాపు గంట సేపు పత్తికుంటలో ఆయన గడిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రవీందర్,డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్,ఈ వేణు,జగన్,రఘుమారెడ్డి,ఎడ్లపాడు రవి,భాస్కర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో ఏడు గంటల పాటు విద్యుత్ అంతరాయం..

**పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్**



**నారాయణపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ట్రీకటింగ్,గణేష్ నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ శాఖ తరపున ప్రతి విద్యుత్తు స్తంభానికి విద్యుత్ ప్లగ్ లు అమర్చుతున్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.33/11 కె.వి. ఉపకేంద్రంలో ఉన్న సివిల్ లైన్,చిల్డ్రన్ హాస్పిటల్,వీ.ఐ.పి.ఫీడ ర్,యాదగిరి రోడ్డు, సత్యసాయి ఫీడర్,లలో తీగల వెంబడి ఉన్న ట్రీకటింగ్ చేయనున్నందున పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.ప్రజలు, వ్యాపారస్తులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

# గాజ రవి కుటుంబం ఆద్వర్యంలో నవరాత్రుల పాటు మహా అన్నదానం






**అన్నదాత సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు..**

**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని గ్రహించిన గాజ రవి సత్తవ్వ వారి కుమారుడు గాజ సుమన్ నవ్య దంపతులు స్వామి వారి సన్నిధిలో నవరాత్రుల పాటు నిత్య అన్నదానం నిర్వహిస్తూ పట్టణంలోనే సుస్థిర స్థానం సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విగ్రహ ప్రతిష్ఠాపన రోజు నుండి నిమజ్జనం రోజు వరకు నవ రాత్రులపాటు వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుని మండపంలో మహా అన్నదానం నిర్వహించడంతో పట్టణంలోనే ప్రత్యేక స్థానం సొంతం చేసుకున్నారు.మండపాల దగ్గర నిర్వహించే అన్నదానం కోసం కొన్ని కుటుంబాలు తలా కొంత సహకారంతో బియ్యం ఒకరు,వంట సామాగ్రి ఒకరు, సిలిండర్ ఒకరు,పప్పు చింతపండు ఇలా కమిటీ సహకారంతో అన్నదానం నిర్వహిస్తారు. కానీ ఇక్కడ కోరిన కోరిక నెరవేరడంతో కష్టాలు తొలగించిన భగవంతుని సమక్షంలో నవరాత్రులు అన్నదానం నిర్వహించాలని సంకల్పించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఖర్చుకు వెనకాడకుండా స్వామి వారి సమక్షంలో తొమ్మిది రోజుల పాటు మహా అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని గ్రహించి అందుకు తగ్గట్టుగానే వందల మందికి సరిపడేలా భోజనాలు తయారు చేయిస్తున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు వారే స్వయంగా వడ్డిస్తూ మానవ సేవే మాధవ సేవ అని తరిస్తున్నారు.ఈ సందర్భంగా గాజ రవి,సుమన్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను తొలగించి విఘ్నేశ్వరుడుని కృపతో సుభిక్షంగా అందరికీ ఆనందం,ఐశ్వర్యం, ఆరోగ్యం సుఖశాంతులు వెల్లి విరిసేలా గణనాథుడు దీవించాలని ఆకాంక్షించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వివరిస్తూ వృధా చేయవద్దని సూచిస్తున్నారు.అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు స్వామి వారి ఆశీస్సులు తమ కుటుంబంపై ఎల్లపుడు ఉండాలని,అన్నదాత సుఖీభవ అంటూ వారి కుటుంబానికి ఆశీర్వచనాలు అందిస్తున్నారు.

# త్వరలో రూ.398 కోట్లతో మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ పనులు





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మెహదీపట్నం నుంచి లంగర్ హౌస్ వరకు అలాగే టోలిచౌకి నుంచి మెహదీపట్నం వరకు సునాయాసంగా వెళ్లేందుకు అనువుగా మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యా యని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రూ.398 కోట్లతో పనులకు టెండర్లు ప్రభుత్వం పిలిచిందని చెప్పారు.ఈ పనులు పూర్తయితే టోలిచౌకి నుంచి మెహదీపట్నం, మెహదీపట్నం నుంచి లంగర్ హౌస్ వరకు ట్రాఫిక్ సమస్యలు ఉండవన్నారు. త్వరలోనే పనులు కూడా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఎంఐఎం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయని వివరించారు.నానల్ నగర్ జంక్షన్ నుంచి రేతిబౌలి వరకు ప్రతిపాదిత ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలసి ప్రాజెక్ట్ వింగ్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## కొండారెడ్డిపల్లి చెరువును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్. రెడ్డి.





**నారాయణపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా సమీపంలోని కొండారెడ్డి పల్లి చెరువును బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో కొండా౼ ండ్డిపల్లి చెరువును అత్యంత సుందరంగా తీర్చిది ద్ది వినాయక నిమజ్జనాలకు బతుకమ్మ నిమజ్జనా లకు ప్రజలకు అందుబాటులో తీసుకొని రావడం జరిగిందనీ అన్నారు.ఇది ఇలా ఉండగా మరో నాలుగు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపి నిధులు తీసుకొనీ రావడం జరిగిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నాలుగు కోట్ల నిధులు వెనక్కివెళ్లా యని అన్నారు. ప్రస్తుతం చెరువు మెయింటె నెన్స్ సరిగా చేపట్టడంలేదని ఆరోపించారు.కనీసం చెరువు వద్ద లైట్లు వెలగడం లేదని,ఉన్న సీసీ కెమెరాలు తొలగించడం జరిగిందన్నారు.ప్రస్తుత వినాయక నిమజ్జనం,రానున్న బతుకమ్మ పురస్కరించుకొనైన మున్సిపాలిటీ అధికారులు చెరువు వద్ద చెత్తాచెదారాన్ని తొలగించి,అక్కడ ఉన్న లైట్లు వెలిగించేలా చూడాలని కోరారు. చెరువు ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు వారు చెరువు ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ కు కనెక్ట్ చేసుకొని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తద్వారా చెరువు వద్ద మందుబాబుల సీసాలు పగల గొట్టడం వంటి సంఘటనలు జరగని వ్వకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డిలో ముఖ్యమంత్రి పర్యటన..



**కామారెడ్డి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవన్ తాడ్వాయి పరిశీలించారు. మండలం ఎర్రబాడు వద్ద ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగి రోడ్డు మార్గం లింగంపేట్ మండలంలోని దెబ్బతిన్న లింగంపల్లి కురుదు వంతెనని పరిశీలించి అక్కడినుండి లింగంపేట్ మండలం గుడి గీడ గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి తిరుగు ప్రయాణంలో కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తారని అధికారులు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.అనంతరం శ్రీనివాసరావు మాట్లా డుతూ.. గణపయ్య దీవెనలు జిల్లా ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు

## నూతన జిఎంకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఘన స్వాగతం..




**మందమర్రి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ కు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నాయకులు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏరియాలోని జిఎం కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించిన జిఎంను ఏఐటీయూసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర కీలకమని అన్నారు.కార్మిక సంఘం నాయకులు కార్మిక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఏరియాలో రక్షణతో కూడుకున్న ఉత్పత్తికి సహకరించాలని యూనియన్ ప్రతినిధులను కోరారు.మందమర్రి ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని,అందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ,బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,ఆర్కేపి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,ఏరియా నాయకులు పెద్దపెల్లి బానయ్య, సివి రమణ,ఎగ్గేటి రాజేశ్వరరావు,పిట్ కార్యదర్శిలు మర్రి కుమారస్వామి,హరి రామకృష్ణ,కే.ఓదెలు,జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సృజన గీతిక,జ్యోతి, శాఖ శ్రీనివాస్,ఎండి సిరాజ్,రాజేష్ కుమార్,యాదవ్, నాగేంద్ర బట్టు,తదితరులు పాల్గొన్నారు.

# తోండుపల్లి మల్లేష్ మృతి బాధకరం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ఎస్సీమోర్చా అధ్యక్షులు తోండుపల్లి మల్లేష్ భారతీయ జనతా పార్టీకి తీరని లోటని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గత కోన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందాడని ఆయన మల్లేష్ పార్థీవదేహాన్ని ఆయన సందర్శించిన నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...మల్లేష్ బీజేపీ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులకృషి చేసాడని అతి తక్కువ సమయంలో డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా భావించామని ఆయనన్నారు.అనంతరం మల్లేష్ మృతదేహంపై అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,డివిజన్ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు,తాజా అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోరని సదానంద్,బండారి బాలకృష్ణ,వేణు గోపాల్,రావుల జగన్,మల్లేష్ చారీ,కోరని క్రాంతి,పార్టీ నేతలు



కార్యకర్తలు బిజెపి పార్టీ జెండా కప్పి పాడెమోసి



ఘనంగా వీడ్కోలు పలికారు.

## యాదవనగర్ లో సి.సి.రోడ్లు,డ్రైనే జీల నిర్మాణం చేపట్టాలి..



**నారాయణపేట,సెప్టెంబర్ 03 (సూర్యరేఖ)** దామరగిద్ద మండల కేంద్రంలోని 5వవార్డు యాదవ (గొల్ల)గేరిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,జిల్లా కమిటీ సభ్యులు జోషి ఆద్వర్యంలో సిపియం బృందం స్థానిక సమస్యలపై సర్వే చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రంలో యాదవ వార్డు5లోని వీధి రోడ్లు, మురికి కాల్వల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎన్నికల సందర్భంగా నాయకులు మేం అధికారంలోకి రాగానే వార్డులో రోడ్లు,మురికి కాల్వల నిర్మాణం తప్పకుండా చేపడుతామని అమాయక ప్రజలను నమ్మించి ఓట్లేసుకొ ని మోసం చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం సీజన్ లో మురికి నీటి వల్ల దోమలు,ఈ గల నుండి మలేరియా,టైఫాయిడ్,విషజ్వరాల బారిన పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.వార్డులో ఇరుకు రోడ్ల వల్ల కనీసం ఎద్దుల బండ్లు,రాలేక మెయిన్ రోడ్డు నుండి ఇంటి నిర్మాణం కోసం ఇసుక,కంకర మోసుకోవాల్సి వస్తుందని అన్నారు.వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిడిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపియం గ్రామ కార్యదర్శి కనకప్ప మహేష్ ఉసేనప్ప చంద్రశేకర్,దేవందర్, శ్రీనివాస్ గోవింద్ శ్రీను చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

## కంటి నిపుణుడు కొంకటి అంజయ్యకు ఘన సన్మానం



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో శాంభవి కంటి దర్శిని కేంద్రం ఆధ్వర్యంలో కంటి నిపుణుడు కొంకటి అంజయ్యకు ఘన సన్మానం జరిగింది.గత పన్నెండు సంవత్సరాలుగా ఆయన పట్టణం మరియు పరిసర ప్రాంతాలలో ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ, తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు కళ్ళజోడు అందిస్తున్నారు.అనేక సేవా సంస్థలలో ఉచిత సేవలు అందిస్తూ ప్రజలకు మేలుచేస్తున్న అంజయ్య సేవా నైపుణ్యాన్ని ప్రముఖులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు మాజీ కౌన్సిలర్, ఎస్.వి.ఎస్.ఉన్నత పాఠశాల నిర్వాహకురాలు డి.పూలమ్మ,నవోదయ ఉపాధ్యాయులు ఎస్. వెంకటేశ్వర్లు,లింగాల అమృత అంబాల ఓదెలు, లక్ష్మీనారాయణ,కిషోర్‌తో పాటు శాంభవి కంటి దర్శిని కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం,వాంబేకాలనీ,సింధూర్ కాలనీ శ్రీరామ్ నగర్ బుద్వేల్ వెంకటేశ్వర కాలనీలలోని పలు ప్రధాన మండపాల వద్ద జరిగిన గణనాధుని వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్,రాజేష్ యాదవ్ ఏడ్లకడి సూర్యం ఈర్లపల్లి ప్రవీణ్ గుమ్మడి కుమార్ కొంపల్లి జగదీష్ ఈశ్వర్ జగన్ జి.రాజు శేఖర్ కృష్ణారెడ్డి,రాజు సందీప్ ఉప్పల్ శ్రీను సతీష్ వెంకటేష్ జె.సునీల్ రాజకుమార్ వెంకటరమణ అనిల్ సంతోష్ పవన్ కళ్యాణ్ పద్మశాలిపురం వాంబే కాలనీ,సింధూర్ కాలనీ శ్రీరామ్ నగర్ బుద్వేల్ మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉప్పల్,డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్,డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.ఉప్పల్ డివిజన్ లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో,ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద మాల్ మైసమ్మ ఫ్రెండ్స్ భారత్ నగర్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు పరమేశ్వర్ రెడ్డి నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిభిరానికి సహకరించిన వారికి సన్మానం






**మణికొండ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ఉచిత వైద్య శిభిరాలను పేదలు వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.ట్రస్టీ సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపంలోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్లో డయాగ్నోస్టిక్ ఓయూకాలనీ సహకారంతో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సహకరించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎం.వివేక్,బి.మహేశ్,సాయితేజ,శివ శంకర్,బీకేశ్,లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్,సహచర అధ్యాపకులు,తోటి విద్యార్థుల సమక్షంలో ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టీ చైర్మెన్ మాట్లాడుతూ...మంచి పనులు చేయడానికి ట్రస్ట్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు.ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమని వివరించారు.ఈ కార్యక్రమంలో సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్,దిలీప్ కక్కడ్,మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిని దుర్వినియోగం చేసిన ఇద్దరికీ జరిమానా విధించిన అధికారులు





**హైదరాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** తాగునీటిని దుర్వినియోగం చేసిన ఇద్దరికి అధికారులు బుద్ధి చెప్పారు.ఏకంగా వారికి జరిమానా విధించి భేష్ అనిపించుకున్నారు.ఈ ఘటన బంజారాహిల్స్ లో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం..జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారా హిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా రోడ్ నెంబర్ 12లో నీరు లీకేజి అయినట్టు ఎండీ గమనించారు.స్థానిక మేనేజర్ ను లీకేజికి కారణాలు ఆరా తీయమని ఆదేశించడంతో ఓ అండ్ డివిజన్ స్థానిక మేనేజర్ వెళ్లి పరిశీలించారు.అయితే దగ్గరికి వెళ్లి చూస్తే ఒక వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కార్,బైక్ కడిగాడు.ఇదే విషయం ఎండీకి వివరించారు. దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని చెప్పారు.అంతే కాకుండా అతనికి నోటీసు అందించి,జరిమానా వేయాలని సంబంధిత మేనేజర్ ను ఆదేశించారు.ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించారు. అలాగే ఆ ప్రాంతంలోనే మరో వ్యక్తి తాగునీటి సంపు నిండి ఓవర్ ఫ్లో అయి దాదాపు ఒక కిలో మీటర్ వరకు తాగునీరు రహదారిపై ప్రవహించింది.నిర్లక్ష్యంతో నీటిని వృధా చేసినందుకు ఈ వ్యక్తికీ రూ.5 వేల జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు.ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ?

# అల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో ఘనంగా గణపతి హోమం






**మంచిర్యాల,సెప్టెంబర్3(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో గల అల్ఫోర్స్ స్మార్ట్ పాఠశాలలో బుధవారం ఘనంగా గణపతి హోమం నిర్వహించారు.విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన గణపతి హోమం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జ్యోతిని నరేందర్ రెడ్డి వెలిగించి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..గణపతి హోమం చాలా విశిష్టమైన కార్యక్రమం అని శుభఫలాలు అందించే ఒక గొప్ప ప్రక్రియ అన్నారు.గణపతి హోమం చాలా శుభఫలాలు ఇచ్చేటువంటి ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు.విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని ముఖ్యంగా అందరికి సుఖసంతోషాలు కల్పిస్తాయని తెలిపారు.గణపతి హోమం చాలా గొప్ప యజ్ఞమని,విజయానికి కావలసిన మార్గాలను సుగమం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పలు కార్యకలాపాలలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరు చేపట్టాలని కోరారు.వృత్తిపరంగా వ్యక్తిగత అభివృద్ధికి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి ఈ హోమం ద్వారా భగవంతుని ఆశీస్సులు పుష్కలంగా పొందవచ్చని అన్నారు. హోమంలో భాగంగా వివిధ రకాల ద్రవ్యాలతో స్వామి వారికి హోమం నిర్వహించిన అనంతరం ప్రధాన ఘట్టమైనటువంటి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా శోభాయమానంగా వేదమంత్రాలు మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశేష అలంకరణ చేసి స్వామి వారి ఆశీస్సులు లోకాభివృద్ధికి ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.గణపతి హోమం నిర్వాహణ పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చక్కని కార్యక్రమాన్ని చేపట్టినటువంటి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో బీసీ పార్టీ

**యువత రాజకీయాల్లోకి రావాలి**

**తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ**



**మంచిర్యాల,సెప్టెంబర్3(సూర్యరేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ పోటీ చేస్తుందని,యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ అన్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీసీ జేఏసీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంపై కీలక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ మాట్లాడుతూ..తీన్మార్ మల్లన్న సారధ్యంలో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.ఎంపిటిసి,జెడ్పిటిసి,సర్పంచ్ లుగా పోటీ చేయాలని అనుకుంటున్న బీసీ,బహుజనుల అభ్యర్థులకు తీన్మార్ మల్లన్న తోడుగా ఉన్నారని,తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ అండగా ఉంటుందని స్పష్టం చేసారు.కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు బీసీలను,బహుజనులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు.గత కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం అన్నిరంగాల్లో అమలుచేస్తామని,9వ షెడ్యూల్ లో పొందు పరుస్తామని హామీ ఇచ్చి కేవలం రాజకీయ లబ్ది కొరకే ఎన్నికల్లో వాటా ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలు కేవలం రాజకీయ లబ్ది పొందేందుకు మాత్రమే బీసీ వాదాన్ని వినిపిస్తున్నాయి తప్ప,బీసీల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయాన్ని ఈ బీసీ సమాజం గమనిస్తుందని అన్నారు.ప్రజా క్షేత్రంలోనే ప్రజలు ఓటుతో మీకు బుద్ధి చెబుతారని అన్నారు.మంచిర్యాల జిల్లా ప్రజలు చైతన్యం అయ్యారని మీ కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.తీన్మార్ మల్లన్న సారధ్యంలో మంచిర్యాల జిల్లాలో నూతన రాజకీయాలకు జీవం పోస్తామని స్పష్టం చేశారు.యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.కిరాయి పార్టీల జెండాలు మోసింది చాలని,మన జెండాను మాత్రమే మనం మోసుకొని,మన ఓట్లతోనే మన రాజ్యాధికారాన్ని మనం సాధించుకుందామని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని,ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన ఉన్న అభ్యర్థులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ కార్యాలయంలో మీ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు పాకాల దినకర్,దాస్యపు దీపక్,ఎల్తపు రాజశేఖర్,పడాల శివతేజ,సీపతి సాయికిరణ్,మహమ్మద్ లతీఫ్,కొత్తూరి సంతోష్,కుంట రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘననాధునికి ఘనమైన పూజలు



**మూస్తాబాద్,సెప్టెంబర్3(సూర్య రేఖ):** గూడెం గ్రామములో విఘ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా కుంకుమ పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర అసోసియేషన్ అధ్యక్షులు నల్ల జయరాజు,ఉపాధ్యక్షులు తుమ్మల జితేందర్,క్యాషియర్ ఈరుగు సురేష్,రైటర్ గంగమద్రి వినేష్,కోశాధికారి గంగమద్రీ ప్రసాద్,కార్యనిర్వహణ అధికారి ఎడబోయిన సతీష్,సలహాదారులు ఈరుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో గణనాధునికి పూజలు



**జల్ పల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీ లో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నవభారత్ అసోసియేషన్ సభ్యులు గణనాధునికి ముందుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి,భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ లో ఘనంగా వినాయక నవరాత్రులు..





**బుద్వేల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. పూజలు,భజనలతో ప్రతి రోజు భక్తి పారవశ్యం కనిపిస్తుంది.బుధవారం సాయంత్రం జరిగిన పూజలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ ఏర్పాట్లలో నవజ్యోతి యూత్ క్లబ్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పి.రవీందర్(చిన్న) ప్రధాన కార్యదర్శి డి.నర్సింహ్మరాజు,ఉపాధ్యక్షులు వి.మహేశ్,ఎం.శ్రీకాంత్,కోశాధికారి బి.రవికిరణ్,ఉప కోశాధికారి ఎం.విజేష్,సంయుక్త కార్యదర్శులు వి.లక్ష్మణ్ దాస్,ఎం.కార్తీక్,సాంస్కృతిక కార్యదర్శులు ఎస్.శ్రావణ్,టి.సుశీల్ కుమార్,కార్యనిర్వాహక కార్యదర్శులు సాయిసుదీప్,జి.రాకేశ్,ఎం.సురేందర్(చింటు),భజన ఇంచార్జీ బి.రాజేందర్ లు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.వారితో పాటు యూత్ క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్,కోశాధికారి జి.వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు,ప్రముఖ డాక్టర్ సుల్తాన్ ఆమరేందర్,సభ్యులు ఎస్.గంగాధర్,ఇ.శ్రీకాంత్,ఎం. శ్రీనివాస్,వీర్లపల్లి మహేష్,ఎస్. నరసింహ,శ్రీకాంత్, ఎం.రాంబాబు యాదవ్,వై.గోపాల్,లు పూజలు,భజనలో పాల్గొంటున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,